వంద శాతం వర్సిటీల ప్రక్షాళన

- విశ్వవిద్యాలయాల గౌరవాన్ని పెంచాలి
- దెబ్బతిన్న వ్యవస్థలను పునరుద్ధరించాలి
- సమగ్ర అధ్యయనం చేసి చర్యలు చేపట్టాలి
- తప్పు చేస్తే ఆశ్చర్యకరమైన నిర్ణయాలు తీసుకుంటాం
- నూతన విసిలతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

నూతన విసిలతో సమావేశమైన సిఎం రేవంత్‌రెడ్డి

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

రాష్ట్రంలోని ప్రభుత్వ విశ్వవిద్యాలయాలను వంద శాతం ప్రక్షాళన చేయాల్సిన అవసరముందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అభిప్రాయపడ్డారు. శనివారం హైదరాబాద్‌లో సిఎంతో ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, విశ్వవిద్యాలయాల నూతన ఉపకులపతులు (విసి), ఉన్నత విద్యామండలి చైర్మన్ వి బాలకిష్టారెడ్డి, వైస్ చైర్మన్లు ఇటిక్యాల పురుషోత్తం, ఎస్‌కె మహమూద్, కార్యదర్శి శ్రీరాం వెంకటేశ్ సమావేశమయ్యారు. గత నెల 18న విశ్వవిద్యాలయాలకు విసిలను రాష్ట్ర ప్రభుత్వం నియమించిన విషయం తెలిసిందే. 23న నూతన విసిలతో గవర్నర్, వర్సిటీల చాన్సలర్ జిష్ణుదేవ్‌వర్మ సమావేశమయ్యారు. మొదటిసారిగా నూతన విసిలు సిఎం రేవంత్‌రెడ్డితో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కొత్త విసిలకు సిఎం రేవంత్‌రెడ్డి దిశానిర్దేశం చేశారు. విశ్వవిద్యాలయాల్లో ఉన్న సమస్యలు, నిధుల కొరత, పరిశోధనలకు కలుగుతున్న ఇబ్బందులు, అధ్యాపక పోస్టుల ఖాళీలు వంటి అంశాల గురించి విసిలు సిఎం దృష్టికి తీసుకొచ్చినట్టు సమాచారం. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ కొంతకాలంగా విశ్వవిద్యాలయాలపై నమ్మకం తగ్గుతోందనీ, వాటిపై విద్యార్థులు, తల్లిదండ్రుల్లో నమ్మకం కలిగించేలా పనిచేయాలని కోరారు. వర్సిటీల గౌరవాన్ని పెంచాలని సూచించారు. విశ్వవిద్యాలయాల్లో వ్యవస్థలు దెబ్బతిన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఆ వ్యవస్థల పునరుద్ధరణకు ఏం చేయాలో అధ్యయనం చేయాలని కోరారు. విశ్వవిద్యాలయాల ప్రస్తుత పరిస్థితిపైన సమగ్ర అధ్యయనం చేసి సమస్యల పరిష్కారం కోసం చర్యలను మొదలుపెట్టాలని అన్నారు. అవసరమైతే కన్సల్టెన్సీలను ఏర్పాటు చేసుకుని నివేదికను తయారు చేయాలని చెప్పారు. వర్సిటీలకు విసిల నియామకం ఎవరి ప్రభావితంతో పోస్టులు ఇవ్వలేదని ఆయన స్పష్టం చేశారు. సామర్థ్యం, సామాజిక సమీకరణాల ఆధారంగానే విసిలను ఎంపిక చేశామని వివరించారు. కొత్త విసిలు బాగా పని చేసి రాష్ట్ర ప్రభుత్వానికి మంచి పేరు తేవాలని సూచించారు. తప్పు జరిగితే ఆశ్చర్యకరమైన నిర్ణయాలు తీసుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. మంచి పని చేయడానికి విసిలకు స్వేచ్ఛ ఉంటుందనీ, ప్రభుత్వం సహకరిస్తుందని చెప్పారు. గతంలో వర్సిటీల వైస్ చాన్సలర్లను విద్యార్థులు ఏళ్ల తరబడి గుర్తు పెట్టుకునేవారనీ, ఇప్పుడు ఆ పరిస్థితి లేదని వివరించారు. విశ్వవిద్యాలయాల్లో డ్రగ్స్, గంజాయి విక్రయాలపైనా విసిలు దృష్టిసారించాలని అన్నారు. విద్యార్థులు ఎవరైనా మత్తు పదార్థాలకు బానిసలుగా మారితే వారిని గమనించి కౌన్సిలింగ్ ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఓయూ వీసీ ఎం కుమార్, కేయూ వీసీ ప్రతాప్‌రెడ్డి, పీయూ వీసీ జీఎన్ శ్రీనివాస్, ఎస్‌యు విసి ఉమేష్‌కుమార్, పిఎస్‌టియు విసి నిత్యానందరావు, ఎంజియు విసి అల్తాఫ్ హుస్సేన్, టియు విసి యాదగిరిరావు, వ్యవసాయ విశ్వవిద్యాలయం విసి అల్దాస్ జానయ్య, ఉద్యాన విశ్వవిద్యాలయం విసి రాజిరెడ్డి, మహిళా విశ్వవిద్యాలయం విసి ధనావత్ సూర్య, ఆర్‌జియుకెటి బాసర ట్రిపుల్ ఐటి విసి ఎ గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

మానవాళి సంక్షేమానికి సైన్స్ ఉపయోగపడాలి

- ప్రొఫెసర్ రామచంద్రయ్య

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

మానవాళిసంక్షేమానికి సైన్స్ ఉపయోగపడాలని వరంగల్ నిట్ రసాయన శాస్త్ర అధ్యాపకులు ప్రొఫెసర్ రామచంద్రయ్య అభిప్రాయపడ్డారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌తో మంచి, చెడూ రెండు ఉన్నాయని తెలిపారు. పాములవిషంకూడా ప్రోటీన్‌లేనని వ్యాఖ్యానించారు. శనివారం హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రం '2024 నోబెల్ బహుమతి పొందిన రసాయన శాస్త్రజ్ఞుల ప్రోటీన్‌ సంబంధించి ఏమి కనుగొన్నారు' అనే అంశంపై వెబినార్ నిర్వహించారు. దీనికి ఎస్‌వికె మేనేజింగ్ కమిటీ కార్యదర్శి ఎస్.వినయకుమార్ సమన్వయకర్తగా వ్యవహరించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ రామచంద్రయ్య మాట్లాడుతూ ప్రోటీన్ స్ట్రక్చర్ కరోనా స్ట్రక్చర్ దగ్గరగా ఉండేది అవసరమైనాన్ని చెబుతున్నారని చెప్పారు. ప్లాస్టిక్‌ను కాలుష్యం కాకుండా కూడా చేసే అవకాశం ఉందన్నారు. ప్రజా సంక్షేమానికి సైన్స్ వాడుకోవాలని అన్నారు. సైన్స్ మంచిదోపోతూ చేదు చేస్తుందని శాస్త్రవేత్త అభిప్రాయమని వివరించారు. వందల ఏళ్లుగా ప్రోటీన్ల తయారు చేస్తున్నారని గుర్తు చేశారు. ప్రకృతి ద్వారానే జీవం ఆవిష్కృతం జరిగిందన్నారు. అనేక అంశాల్లో పరిశోధనలు చేసే వారందరికీ నోబెల్ బహుమతులు ఇచ్చారనీ, కమ్యూనిస్టు శాస్త్రవేత్త జేడీ.భర్నార్‌కు ఇవ్వలేదని వ్యాఖ్యానించారు. డిఎన్‌ఎలోని జీన్స్ ప్రోటీన్లు అని శాస్త్రవేత్తలు ఎప్పటికప్పుడు చెబుతున్నారని వివరించారు.

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL DISTRICT JUDGE (MOTOR ACCIDENT'S CLAIMS TRIBUNAL), KADAPA
M.V.O.P.No.81/2024

Katari Peeramma W/O Late Penchalaiah, age 62 years, business, Hindu, Poosalakottalu, Khajipet Village and Mandal, Kadapa dt. ...Claimant

Vs

Nagareddy Mourya Vamsi S/O N.V.Subba Reddy, age not known but not minor owner of car No.TS 08 HY 6404, Villa No.97,Modi Emarald Park, Pocharam, Medchal, Hyderabad, state of Telangana. ...Respondent No.2

NOTICE TO 2nd RESPONDENT

Please take notice that the above case filed by the claimant for compensation against you being the respondent No.2 and 2 others on account of the injuries sustained by K.Peeramma in a road accident. The above case stands posted to 25.11.2024 at 10.30 am for your appearance before the court. If you fail to appear on that date either in person or through your counsel, the matter will be decided on merits in your absence against you.

K.VENKATESWARA REDDY
Advocate
Kadapa, AP.
Cell No.9440144393.

IN THE COURT OF THE IX ADDITIONAL DISTRICT AND SESSIONS JUDGE RANGA REDDY DISTRICT AT L.B.NAGAR
A.S. No. 131 of 2023

Between:
Panthangi Ashamma . ...Applent/Plaintiff
AND
Peesari Surender Reddy and Others ...Respondents/Respondents

To,
1Panthagi Rukkamma,W/o.Chandraiah ...Respondent No.3
2.Panthagi Shekar,S/o.Narsimhulu ...Respondent No.4
3.Karingula Balamani,W/o.Apparao ...Respondent No.5

All D3 to D5 are R/o. Peddavedu (V)Shabad Mandal, Ranga Reddy dis.

Take notice that the above A.S is filed by the Petitioner Appalaint against you in A.S. No. 131 of 2023 and is posted for your appearance on 12-11-2024 at 10:30 a.m. You are therefore hereby directed to enter appearance on the said date of hearing either in person or through your counsel duly instructed on the said date of hearing, failing which the matter would be heard and determined in accordance with law.

A.KESHAVA REDDY,
Advocate
Plot No.80,IInd Floor,
H.No.11-14-289,
Srinagar Colony, L.B.Nagr,
Hyderabad.

IN THE COURT OF THE IX ADDITIONAL DISTRICT AND SESSIONSJUDGE RANGA REDDY DISTRICT AT : L.B.NAGAR
I.A. No. 647 Of 2023
IN
A.S. No. 131 of 2023

Between:
Panthangi Ashamma ...Petitioners/APPELLENT
AND
Peesari Surender Reddy and Others ...Respondents/RESPONDENTS

To,
1. Panthagi Rukkamma,W/o. Chandraiah ...Respondent No.3
2. Panthagi Shekar,S/o.Narsimhulu ...Respondent No.4
3. Karingula Balamani,W/o.Apparao ...Respondent No.5

All D3 to D5 are R/o. Peddavedu (V)Shabad Mandal, Ranga Reddy dis.

Take notice that the above I.A is filed by the Petitioners/Respondents against you and others to not to alienate them as Respondents No. 3 to 5 in I.A.No. 647 of 2023 in A.S. No. 131 of 2023 and is posted for your appearance on 12-11-2024 at 10:30 a.m. You are therefore hereby directed to enter appearance on the said date of hearing either in person or through your counsel duly instructed on the said date of hearing, failing which the matter would be heard and determined in accordance with law.

A.KESHAVA REDDY,
Advocate
Plot No.80, IInd Floor,
H.No.11-14-289, Srinagar Colony,
L.B.Nagr, Hyderabad.

COURT NOTICE

మహారాజశ్రీ మంగళగిరి సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్)వారి కోర్టులో
I.A.No:804 / 2019 & I.A.No: 805 / 2019, I.A.No:5/2020 & I.A.No:6/2020 in O.S.No: 156/2018

బిట్వీన్:
దుగ్గింపూడి సావిత్రి, ...పిటీషనరు/వాది
మరియు
దేవరపల్లి సామ్రాజ్యం మరియు వగైరాలు ...రెస్పాండెంట్లు/ ప్రతివాదులు

టు,
R-12/D-12:అట్ల రత్నమాల,భర్త.సాంబి రెడ్డి, చింతల, హైదరాబాద్, తెలంగాణ.
R-14/D-14:కల్లం శ్రీనివాస రెడ్డి,తండ్రి.బుచ్చి రెడ్డి, చింతల, హైదరాబాద్, తెలంగాణ.

పై నెంబరు దావాలోని ఐ.ఏ.నెం.804/2019,ఐ.ఏ.నెం.805/2019, ఐ.ఏ.నెం.5/2020 & 6/2020 పిటీషన్లలో ఆర్-12 & ఆర్-14 రెస్పాండెంట్లు అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారా నోటీసులు/సమన్లు పంపించినను మీరు తీసుకోనక కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టు వారు మీకు సబ్‌స్టిట్యూట్ సర్వీస్ ద్వారా పేపరులో ప్రకటన ద్వారా తెలియపరచమని ఆర్డరు వేయగా, సదరు ఆర్డరు ప్రకారము మీరు **ది:13-11-2024**న **ఉ.గం.10-30ని.**లకు పైతెలిపిన కోర్టునకు మీరు స్వయంగా కాని, మీ అడ్వకేటు ద్వారా గాని హాజరుఅయి మీ ఆక్షేపణలు తెలియపరచుకొనవలయును. లేనియెడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడునని తెలియపర్చడమైనది.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది:13-11-2024.

శ్రీమతి యం. చారులత,
పిటీషనరు/వాది తరపు అడ్వకేట్,7/1 అరండల్ పేట,గుంటూరు.

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL DISTRICT JUDGE (MOTOR ACCIDENT'S CLAIMS TRIBUNAL), KADAPA
M.V.O.P.No.82/2024

Manabolu Yogendra S/o Late Manabolu Ravi Babu, age 23 Years, Student, Resident of D.No. 23/5, Mudumpadu Village, Pincha, Sundupalli Mandal,Annamayya Dt. Presently at D.No.39/63 1-2, Patel Road Kadapa. ...Claimant

Vs

Nagareddy Mourya Vamsi S/O N.V.Subba Reddy, age not known but not minor owner of car No.TS 08 HY 6404, Villa No.97,Modi Emarald Park, Pocharam, Medchal, Hyderabad, State of Telangana. ...Respondent No.2

NOTICE TO 2nd RESPONDENT

Please take notice that the above case filed by the claimant for compensation against you being the respondent No.2 and 2 others on account of the death of T.Lakshmi Devi in a road accident. The above case stands posted to 25.11.2024 at 10.30 a.m for your appearance before the court. If you fail to appear on that date either in person or through your counsel, the matter will be decided on merits in your absence against you.

K.VENKATESWARA REDDY
Advocate
Cell No.9440144393, Kadapa, AP

5న ఖర్గే, రాహుల్ గాంధీ రాక

- పిసిసి అధ్యక్షులు మహేష్‌కుమార్‌గౌడ్

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు రాష్ట్ర ప్రభుత్వం కుల గణన కార్యాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకున్నదని పిసిసి అధ్యక్షులు మహేష్‌కుమార్‌గౌడ్ చెప్పారు. కులగణనపై సలహాలు, సూచనలు స్వీకరించేందుకు ఎఐసిసి అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గే, అగ్రనేత రాహుల్‌గాంధీ ఈ నెల 5న హైదరాబాద్‌కు వస్తున్నారని వెల్లడించారు. దేశ వ్యాప్తంగా కుల గణన చేయాలంటూ కేంద్రాన్ని డిమాండ్ చేశారు. ఈ నెల 5న బోయిన్‌పల్లి ఐడియాలజీ సెంటర్‌లో సాయంత్రం నాలుగు గంటలకు రాహుల్‌గాంధీతో కుల, విద్యార్థి సంఘాల నాయకులు సమావేశం అవుతారని వెల్లడించారు. ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్త సర్వేలో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. శనివారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో ఆయన విలేకర్లతో మాట్లాడారు. సిఎం రేవంత్ రెడ్డిని మార్చి ఆయన స్థానంలో మరొకరికి సిఎం బాధ్యతలు అప్పగిస్తారంటూ శాసనసభలో బిజెపి పక్షనేత మహేశ్వర్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను ఆయన ఖండించారు. బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆయనకు కూర్చీనే లేదని ఎద్దేవా చేశారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్‌రెడ్డి, ప్రతిపక్ష నేత మహేశ్వర్‌రెడ్డి మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమంటుందన్నారు. ప్రస్తుతం సిఎం ఉండగా కొత్త సిఎం అనే ప్రస్తావన ఎందుకు వస్తుందని ప్రశ్నించారు. ఈ నెల 6 లేదా 7న కుల గణనపై అఖిల పక్ష సమావేశం ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఏడాదికి 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని కేంద్రంలో బీజేపీ హామీ ఇచ్చిందనీ, ఇప్పటి వరకు ఎన్ని ఉద్యోగాలు ఇచ్చారో చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రధాని మోడీ ఎప్పుడూ వాస్తవాలు తెలుసుకునే ప్రయత్నం చేయలేదని విమర్శించారు. మోడీ విమర్శలను కూడా రాహుల్‌గాంధీ పాజిటివ్‌గా తీసుకుంటారని గుర్తు చేశారు. కులగణన కోసం కనెక్టింగ్ సెంటర్‌ను కూడా ఏర్పాటు చేశామన్నారు. ఎమ్మెల్యేలు ఇన్‌చార్జిలుగా వ్యవహరిస్తారని తెలిపారు. కులగణన విషయంలో రాహుల్‌గాంధీ చిత్తశుద్ధితో ఉన్నారని చెప్పారు. వంచించిన కేసీఆర్‌ను దించి ప్రజలు కాంగ్రెస్ పార్టీకి అధికారం కట్టబెట్టారని తెలిపారు. సీఎం, మంత్రులు, పార్టీ నేతలు ఆ నమ్మకాన్ని వమ్ము చేయకుండా ప్రజలు కోరుకున్న విధంగా ప్రజా పాలన అందిస్తున్నారని వివరించారు. మంత్రులు, ఎమ్మెల్యేలు స్వేచ్ఛగా పని చేస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో ఉన్న ప్రజాస్వామిక స్వేచ్ఛ, ఏ ఇతర పార్టీలోనూ లేదనీ, బీజేపీలో అంతకన్నా లేదని ఆయన తెలిపారు.

మూసీ ప్రక్షాళన చేసి స్వచ్ఛమైన నీరందిస్తాం

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

మూసీ నదిని ప్రక్షాళన చేసి స్వచ్ఛమైన నీటిని ప్రజలకు అందిస్తామని తెలంగాణ పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్‌రెడ్డి అన్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని తన నివాసంలో శనివారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మూసీ నదిని ప్రక్షాళన చేసి ప్రజలకు ఉపయోగపడే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం తీర్చిదిద్దుతుందని చెప్పారు. 15 వేల కుటుంబాలు మూసీ నది పక్కన జీవిస్తున్నాయని, వారిని ఎటువంటి ఇబ్బందీ పెట్టకుండా కాంగ్రెస్ ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు కేటాయించినట్టు తెలిపారు.

ప్రాజెక్టు పనుల పురోగతిపై సమీక్షిస్తున్న మంత్రి తుమ్మల

'సీతారామ' పనులపై మంత్రుల సమీక్ష

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

సీతారామ ఎత్తిపోతల ప్రాజెక్ట్ పనుల పురోగతిపై శనివారం హైదరాబాద్‌లోని జలసౌధలో ఇంజనీర్లు, అధికారులతో సమీక్షా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ వచ్చే ఆరు నెలలు చాలా కీలకమని చెప్పారు. సత్తుపల్లి ట్రంకు, ట్రంక్ కెనాల్, యాతలకుంట వరకు పనులు పూర్తి చేసి వచ్చే పంటకాలానికి సాగునీరందించే అవకాశం ఉందని తెలిపారు. దానికి సంబంధించి డిజైన్లు, టెండర్ల ప్రక్రియ వెంటనే చేపట్టాల్సిందిగా సాగునీటిశాఖ మంత్రికి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చేతుల మీదుగా ఆగస్టు 15న ప్రారంభోత్సవం చేసుకున్న ఈ పథకం, మన శాఖకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాల్సి ఉందన్నారు. ఈ ప్రాజెక్ట్‌కు అవసరమైన నిధులు కానీ, పరిపాలన అనుమతులు ఇచ్చే బాధ్యత తాను తీసుకుంటానని చెప్పారు. అధికారులు త్వరితగతిన పనులకు శ్రీకారం చుట్టాలని ఆదేశించారు. ప్రాజెక్ట్ పనుల పురోగతిని ప్రతి 15 రోజులకు ఒకసారి సమీక్షించి, తనకు ఎప్పటికప్పుడు వివరాలు అందచేయాల్సిందిగా ప్రత్యేక కార్యదర్శి ప్రశాంత్ జీవన్ పాటిల్ ను ఆదేశించారు.

నర్సింగ్ కళాశాలల్లో అడ్మిషన్ల ప్రక్రియ వేగవంతం చేయాలి

- మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యతనివ్వాలి
- మంత్రి దామోదర రాజనర్సింహ

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

మెడికల్ కళాశాలలకు అనుబంధంగా ఏర్పాటు చేసిన నర్సింగ్ కళాశాలల్లో అడ్మిషన్ల ప్రక్రియను వేగవంతం చేయాలని వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అధికారులను ఆదేశించారు. శనివారం హైదరాబాద్‌లోని రాజీవ్ ఆరోగ్యశ్రీ హెల్త్‌కేర్ ట్రస్ట్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో నర్సింగ్ కళాశాల్లో తరగతుల ప్రారంభానికి ఏర్పాట్లపై మంత్రి సమీక్షించారు. తక్షణం విద్యార్థినీలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. రాష్ట్రంలో 15 మెడికల్ కళాశాలలకు అనుబంధం 15 నర్సింగ్ కళాశాలలను ఏర్పాటు చేసినట్టు తెలిపారు. రాష్ట్రంలో జనగాం, భూపాలపల్లి, కరీంనగర్, కొడంగల్, ఆందోల్, ఆసిఫాబాద్, మెదక్, కుత్బుల్లాపూర్, ములుగు, నారాయణపేట, నిర్మల్, రామగుండం, మహేశ్వరం, నర్సంపేట, యాదాద్రిలో నర్సింగ్ కళాశాలున్నాయని చెప్పారు. రాష్ట్ర వైద్య శాఖ ప్రభుత్వ కార్యదర్శి డాక్టర్ క్రిస్టినా జడ్ చోంగ్తూ, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ ఆర్వీ కర్ణన్, రాష్ట్ర వైద్య సేవల మౌలిక సదుపాయాల కల్పన సంస్థ ఎండి హేమంత్ సహదేవ్‌రావుతో కలిసి సమీక్షించారు.

గుండె జబ్బుకు నిమ్స్‌లో అరుదైన చికిత్స

- దేశంలోనే తొలిసారిగా 35ఎంఎం వాల్వ్‌ను అమర్చిన వైద్యులు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

నిమ్స్ గుండె వైద్య నిపుణులు దేశంలోనే తొలిసారిగా 20 ఏళ్ల రోగి ఒకరికి 35 మిల్లీ మీటర్ల కొలత కలిగిన వాల్వ్‌ను అమర్చారు. గుండె కుడి కవాటం నుంచి పల్మనరీ ఆర్టరీ వరకు దీనిని రక్త ప్రసరణకు ఆటంకాలు కలగకుండా ఉండేందుకు ఇది ఉపయోగపడనున్నది. దీనికి తోడు ఓపెన్ హార్ట్ సర్జరీ లేకుండానే కేవలం రెండు, మూడు గంటల వ్యవధిలో ఈ ప్రక్రియను పూర్తి చేశారు. కార్పొరేట్ ఆస్పత్రులు రూ.25 లక్షల నుంచి రూ.35 లక్షల వరకు వసూలు చేస్తున్న ఈ చికిత్సను నిమ్స్‌లో సీఎంఆర్‌ఎఫ్ కింద కేవలం రూ.15 లక్షల ఖర్చుతో పూర్తి చేశారు. ఈ చికిత్సకు సంబంధించిన వివరాలను శనివారం హైదరాబాద్ పంజగుట్టలోని నిమ్స్ ఆస్పత్రిలో నిర్వహించిన మీడియా సమావేశంలో కార్డియాలజీ విభాగం సీనియర్‌ప్రొఫెసర్‌డాక్టర్‌ఓ.సాయిసతీష్ వివరించారు. మహబూబాబాద్ జిల్లాకురవి మండలం నారాయణపూర్ కు చెందిన బానోత్ అశోక్‌కు 20 సంవత్సరాలు. అతను పుట్టుకతోనే గుండె జబ్బుతో జన్మించాడు. తన ఐదో ఏటా శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, నీలిరంగులోకి మారిపోవడం వంటి లక్షణాలతో ఆయన సమీపంలోని

ప్రయివేటు ఆస్పత్రిలో ఆపరేషన్ చేయించుకున్నారు. గడిచిన నాలుగేండ్ల వరకు ఆరోగ్యంగా ఉన్న తను శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, గుండెదడ రావడంతో పలు కార్పొరేట్ ఆస్పత్రులను సంప్రదించారు. రోగనిర్ధారణలో అతను పల్మనరీ వాల్వ్ నుంచి రక్తం వెళ్లే మార్గంలో ఇబ్బందిని ఎదుర్కొంటున్నట్టు బయటపడింది. దీంతో ఇతర అవయవాలకు వెళ్లాల్సిన రక్తం తిరిగి వెనక్కి రావడంతో ప్రాణాలకే ముప్పు ఉండొచ్చని గుర్తించారు. అయితే చికిత్సకు కార్పొరేట్ చెప్పిన మొత్తం ఖర్చు భరించే స్తోమత లేని వారు నిమ్స్ ను ఆశ్రయించారు. అక్కడి వైద్యులు పరీక్షలు చేసి ఓపెన్ హార్ట్ సర్జరీ మరోసారి చేయడం మంచిది కాదని నిర్ణయించారు. దీంతో వాల్వ్‌ను తొడ భాగం నుంచి పంపించి అమర్చేందుకు ఏర్పాట్లు చేశారు. అయితే 20 ఏండ్ల వయస్సు, రోగికి 35 ఎంఎం వాల్వ్ అవసరమైంది. వాల్వ్‌లను తయారు చేసే కంపెనీలు ఆ సైజ్‌వి ఉత్పత్తి లేవని చెప్పడంతో సమస్య మొదటికొచ్చింది. దీంతో నిమ్స్ చొరవ తీసుకోవడంతో కంపెనీ ప్రత్యేకంగా 35ఎంఎం వాల్వ్‌ను సరఫరా చేసింది. ఆపరేషన్ విజయవంతం కావడంతో రోగిని డిశ్చార్జ్ చేస్తున్నట్టు డాక్టర్ సాయి సతీష్ తెలిపారు. గర్భవతులుగా ఉన్న సమయంలో వైరల్ ఇన్ఫెక్షన్లు, కొన్ని రకాల మందుల వాడకం ద్వారా ఇలాంటి లోపాలతో పిల్లలు పుట్ట ప్రమాదముందని హెచ్చరించారు. గుండె జబ్బులకు సంబంధించిన కుటుంబ వారసత్వ చరిత్ర కలిగిన వారు గర్భధారణకు ముందు, గర్భధారణ సమయంలో జన్యు సలహాలు, కౌన్సిలింగ్ తీసుకుంటే మంచిదని డాక్టర్ సాయి సతీష్ సూచించారు. మేనరికపు వివాహాల కారణంగా అన్ని రకాల జబ్బులు వచ్చే అవకాశముందని తెలిపారు. ఈ బానోత్ అశోక్‌తో పాటు ఆయన తల్లి పాల్గొన్నారు. కాగా ఈ ప్రొసీజర్‌ను డాక్టర్ సాయి సతీష్ నేతృత్వంలో డాక్టర్ హేమంత్, డాక్టర్ శైలేష్ భాటియా, డాక్టర్ రాజశేఖర్, డాక్టర్ అమర్ నాథ్, డాక్టర్ తియగు, అనెస్తియటిస్ట్ డాక్టర్ అద్నాన్, క్యాథ్ ల్యాబ్ టెక్నీషియన్లు ఓం ప్రకాష్, ప్రమీల, ఎం.శ్రీనివాస్ బాబు, సిస్టర్స్ ఫ్లోరెన్స్, మీనా కుమారి విజయవంతం చేశారు.

నాటి కవులపై కృష్ణశాస్త్రి భావ కవిత్వ ప్రభావం

- వంశీ రామరాజు

.ప్రజాశక్తి - కల్చరల్

భావ కవిత్వ వైతాళికుడు రాయప్రోలు సుబ్బారావు కాగా.. అయన అనంతరం భావ కవిత్వంలో తనదైన శైలినితో రచనలు చేసిన దేవులపల్లి కృష్ణ శాస్త్రి ప్రభావం పడని వారు నాడు లేరంటే అతిశయోక్తి కాదనీ వంశీ సంస్థల అధినేత వంశీ రామరాజు అన్నారు. శ్రీ త్యాగరాయ గానసభలోని కళా సుబ్బారావు కళావేదికలో గాన సభ నిర్వహణలో ఎందరో మహానుభావులు కార్యక్రమ పరంపరలో భాగంగా దేవులపల్లి కృష్ణశాస్త్రి సంస్మరణ సమావేశం శనివారం జరిగింది. ముఖ్య వక్తగా వంశీ రామరాజు మాట్లాడుతూ చివరి రోజుల్లో కృష్ణ శాస్త్రి గళం మూగపోయినా ఆయన కవితా ధార మూగ పోలేదని అన్నారు. కృష్ణ శాస్త్రికి కేంద్ర ప్రభుత్వం పద్మ భూషణ్ ఇవ్వడం తెలుగు కవికి తొలిసారి దక్కిన గౌరవమని అన్నారు. కళా విఎస్ జనార్దన్ మూర్తి మాట్లాడుతూ భావ కవిత్వ సార్వభౌముడు కృష్ణశాస్త్రి అని, సులువైన పదాలతో గాఢమైన భావాన్ని చెప్ప గల నేర్పు కలవారని వివరించారు. అడుగు అడుగునా గుడి ఉంది, అందరిలో గుడి ఉంది, ఆ గుడిలో దీపం ఉంది, అదియే దైవం అన్న పాటలో దైవం ఎక్కడో బయట లేదని ప్రతి వారిలో ఉన్నారని ఆయన నమ్మిన బ్రహ్మ సమాజం సిద్ధాంతాన్ని ప్రతిపాదించారని తెలిపారు. కృష్ణ శాస్త్రికి పాట అంటే ప్రాణమని, అందుకే ఒక సినీ గీతంలో ప్రతి నిముషం పాట లాగ సాగాలి అన్నారని వివరించారు. సూరి భగవతం ట్రస్ట్ స్థాపకుడు ఎస్‌సిబి రామ్ మాట్లాడుతూ.. కమ్యునిజం సారాన్ని జీర్ణించుకోన్న శ్రీ శ్రీ సైతం కృష్ణశాస్త్రి ప్రభావం నుంచి బయట పడడానికి పదేళ్ల పట్టిందని అన్నారు. కార్యక్రమంలో గానసభ పాలకమండలి సభ్యులు శ్రీలత వర్మ, గానసభ సభ్యులు శంకర్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ప్రయివేట్ బస్సును ఢీకొట్టిన ఆర్‌టిసి బస్సు

- 31 మందికి గాయాలు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

సూర్యాపేటజిల్లాకోదాడ పట్టణ పరిధిలోని కట్టకొమ్ముగూడెం క్రాస్ రోడ్డు సమీపంలో శనివారం తెల్లవారుజామున ఆగి ఉన్న ప్రయివేటు బస్సును ఆర్‌టిసి బస్సు ఢీకొట్టింది. 31 మందికి గాయాలయ్యాయి. వారిలో నలుగురి పరిస్థితి విషమంగా ఉంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. హైదరాబాద్ నుంచి రాజమండ్రి గోకవరానికి ప్రయాణికులతో వెళ్తున్న మహి ట్రావెల్స్ బస్సును కోదాడ సమీపంలో 65 నెంబర్ జాతీయ రహదారి పక్కన కొద్దిసేపు డ్రైవర్ ఆపారు. ఈ క్రమంలో వెనుక నుంచి వచ్చిన ఆర్‌టిసి సూపర్ లగ్జరీ బస్సు వేగంగా ఢీకొంది. దీంతో రెండుబస్సుల్లోనిప్రయాణికులకు గాయాలయ్యాయి. గాయపడిన 31 మందిని స్థానిక ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ఆర్‌టిసి బస్సు ముందు భాగం సగం వరకు పూర్తిగా ధ్వంసమైంది. ప్రయాణికుల్లో వెంకటేశ్వరరావు, కె.మణి, డానియేలు పరిస్థితి విషమంగా ఉండటంతో హైదరాబాద్‌లోని ఓ ప్రయివేట్ వైద్యశాలకు తరలించారు. తీవ్ర గాయాలైన నవ్య, ఆదిత్య, తేజ, డేవిడ్‌కు కోదాడలోని ఓ ప్రయివేట్ వైద్యశాలలో చికిత్స అందిస్తున్నారు. టౌన్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని ట్రాఫిక్‌ను క్లియర్ చేశారు. ఘటనపై ఫిర్యాదు అందలేదని టౌన్ పోలీసులు తెలిపారు.

ZAGGLE PREPAID OCEAN SERVICES LIMITED
CIN - L65999TG2011PLC074795
Regd. Office: 15th Floor, Western Block, Vamasiram - Suvarna Durga Tech Park, Nanakramguda Village, Serilingampally Mandal, GHMC Serilingampally Circle, Ranga Reddy District, 500032, Telangana, India. Tel.: 040 23119049
e-mail : accounts.hyd@zaggle.in | Web site : www.zaggle.in

పోస్టల్ బ్యాలెట్ ప్రకటన

కంపెనీ యొక్క సభ్యులకు ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా సమాయనుసారంగా అమలులోనున్న ఇన్‌స్టిట్యూట ఆఫ్ కంపెనీ సెక్రటరీస్ ఆఫ్ ఇండియా(సెక్రటరియల్ స్టాండర్డ్-2), (సమయానుసారంగా అమలులోవున్న ఏదేనిచట్టబద్ధమైన సవరణలు, మోడిఫికేషన్స్ (లేదా) రీ-ఎన్‌ఆక్ట్‌మెంట్స్‌తోకలిపి) మరియు/లేదా ఏదేని ఇతర వర్తించు చట్టాలు,రూల్స్ లేదా రెగ్యులేషన్స్‌చే జారీచేసిన జనరల్ మీటింగ్స్‌పై సెక్రటరియట్ స్టాండర్డ్స్, సెక్యూరిటీస్ ఎక్స్ఛేంజ్ బోర్డు ఆఫ్ ఇండియా (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 ('ఇకమీదట లిస్టింగ్ రెగ్యులేషన్స్‌గా పేర్కొనబడును) యొక్క రెగ్యులేషన్స్ 44 మరియు కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వశాఖ (సామ్మిడిగా "ఎంసిఏ సర్క్యులర్లు"గా పేర్కొనబడును)చే జారీచేసిన జనరల్ సర్క్యులర్స్ నెం.14/2020 తేది. ఏప్రిల్ 8, 2020, నెం.17/2020 తేదీ ఏప్రిల్ 13, 2020, నెం.22/2020 జూన్15, 2020 నెం.33/2020 తేదీ.సెప్టెంబర్ 28, 2020,నెం.39/2020 డిసెంబర్ 28, 202, నెం.02/2021 తేదీజనవరి 13, 2021, నెం.10/2021 జూన్23, 2021, నెం.20/2021 తేదీ.డిసెంబర్ 8,2021, నెం.03/2022 మే 5,2022, 11/2022 తేదీ 28 డిసెంబర్, 2022 మరియు 09/2023 తేదీ.25 సెప్టెంబర్, 2023 మరియు సర్క్యులర్ నెం.09/2024 తేది.19 సెప్టెంబర్, 2024 సమయానుసారంగా అమలులోవున్న ఏదేనిచట్టబద్ధమైన సవరణలు, మోడిఫికేషన్స్ (లేదా) రీ-ఎన్‌ఆక్ట్‌మెంట్స్‌తోకలిపి) సవరించినట్లుగా జారీచేసిన చట్టంయొక్క రూల్స్, సర్క్యులర్లు మరియు నోటిఫికేషన్స్ మరియు కంపెనీస్ (మేనేజ్‌మెంట్ అండ్‌అడ్మినిస్ట్రేషన్స్) రూల్స్, 2014 ("రూల్స్")లోని రూల్ 20 మరియు 22తో చదవగల కంపెనీల చట్టం, 2013 (చట్టం)లోని సెక్షన్స్ 108, 110 మరియు ఇతర వర్తించు నియమాలను అనుసరించి, ఎంసిఏ సర్క్యులర్స్‌తోఅనుసరించి **శుక్రవారం, 25 అక్టోబర్, 2024 ("కటాఫ్ తేది")** నాటికి కంపెనీ సభ్యులరిజిస్టర్ లేదా బెనిఫిషియల్ ఓనర్ల రిజిస్టర్‌లో పేరు కన్పిస్తున్న మరియు కంపెనీలేదా రిజిస్ట్రార్ అండ్ షేర్‌ట్రాన్స్‌ఫర్ ఏజెంట్ ('ఆర్‌టిఏ') లేదా వారి సంబంధిత డిపాజిటరీ/డిపాజిటరీ పార్టిసిపెంట్స్ ("డిపి")తో వారి ఇమెయిల్ అడ్రస్‌లను నమోదుచేసిన సభ్యులకు ఇమెయిల్‌చే ద్వారా శనివారం, 02 నవంబర్, 2024న దిగువ పేర్కొన్న తీర్మానాల కొరకు సభ్యుల సమ్మతి కోరుతూ ఎక్స్‌ప్లెనెటరీ స్టేట్‌మెంట్ మరియు సూచనల్లో రిమోట్ ఇ-ఓటింగ్ ('నోటీసు)తోసహా పోస్టల్ బ్యాలెట్ నోటీసులను కంపెనీ డిస్పాచ్ పూర్తిచేసింది. నోటీసు కంపెనీ యొక్క వెబ్‌సైట్: www.zaggle.in, స్టాక్ ఎక్స్ఛేంజీల వెబ్‌సైట్ అనగా బిఎస్ఇ లిమిటెడ్: www.bseindia.com నందు మరియు నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ ఆఫ్‌ఇండియా లిమిటెడ్: www.nseindia.com నందు & కెఫిన్ టెక్నాలజీస్ లిమిటెడ్ ('కెఫిన్‌టెక్') వెబ్‌సైట్: https://evoting.kfintech.com నందు కూడా అందుబాటులో వుంది.

	ఐటం నెం.	రిజల్యూషన్ వివరణ
1.	స్పెషల్ రిజల్యూషన్	2 (రెండు) సంవత్సరాల కాలవ్యవధి కొరకు కంపెనీ యొక్క స్వతంత్ర డైరెక్టర్‌గా శ్రీ అరుణ్ విజయ్‌కుమార్ గుప్తా (డిఐఎన్ : 05131228) తిరిగి హెూదా
2.	ఆర్డినరీ రిజల్యూషన్	కంపెనీకి నాన్-ఎగ్జిక్యూటివ్, నాన్-ఇండిపెండెంట్ డైరెక్టర్‌గా శ్రీ విరాట్ సునీల్ దివాన్జీ (డిఐఎన్ : 07021146) నియామకం
3.	స్పెషల్ రిజల్యూషన్	పెట్టుబడిదారులకు సెక్యూరిటీల జారీని ఆమోదించడానికి

ఎంసిఏ సర్క్యులర్‌ల అవసరానికి అనుగుణంగా, పోస్టల్ బ్యాలెట్ ఫారమ్‌లతో పాటు పోస్టల్ బ్యాలెట్ నోటీసు యొక్క భౌతిక కాపీ మరియు ప్రీ-పెయిడ్ బిజినెస్ ఎన్వలప్‌లు ఈ పోస్టల్ బ్యాలెట్ కోసం సభ్యులకు పంపబడలేదు మరియు తదనుగుణంగా, సభ్యులు కెఫిన్‌టెక్‌చే అందించిన విధంగా మాత్రమే రిమోట్ ఇ-ఓటింగ్ ప్రక్రియద్వారా వారి సమ్మతి లేదా అసమ్మతిని తెలియజేయాలి.

రిమోట్ ఇ-ఓటింగ్ వ్యవధి **ఆదివారం, 03 నవంబర్, 2024 ఉ.9:00 గంటల(ఐఎస్టీకి)**ప్రారంభై **సోమవారం, 02 డిసెంబర్, 2024న సా.05:00 గంటల(ఐఎస్టీకి)** వరకు ముగుస్తుంది. ఈ వ్యవధిలో, సభ్యులు తమ ఓటు(ల)ను ఎలక్ట్రానికల్లీ వేయవచ్చు. ఆ తర్వాత ఓటింగ్ కోసం రిమోట్ ఇ-ఓటింగ్ మాడ్యూల్ కెఫిన్‌టెక్ ద్వారా నిలిపివేయబడుతుంది.
సభ్యుడు తీర్మానంపై ఓటు వేసిన తర్వాత, దానిని మార్చడానికి లేదా మళ్లీ ఓటు వేయడానికి సభ్యుడు అనుమతించబడడు. రిమోట్ ఇ-ఓటింగ్ కోసం వివరణాత్మక సూచనలు నోటీసులో అందించబడ్డాయి. సభ్యులు తమ సమ్మతి లేదా అసమ్మతిని తెలియజేసేటప్పుడు నోటీసులో పేర్కొన్న సూచనలను జాగ్రత్తగా చదవాలని మరియు రిమోట్ ఇ-ఓటింగ్ ద్వారా **సోమవారం, 02 డిసెంబర్, 2024న సా.05:00 గంటల (ఐఎస్టీకి)** పని గంటలు ముగిసేలోపు ఓటు వేయాలని అభ్యర్థించారు.
శుక్రవారం, 25 అక్టోబర్, 2024 ("కటాఫ్ తేదీ")నాటికి సభ్యుల ఓటింగ్ హక్కులు కంపెనీ యొక్క చెల్లించిన ఈక్విటీ షేర్ క్యాపిటల్‌లో వారు కలిగిఉన్న ఈక్విటీ షేర్లకు అనులోమానుపాతంలో ఉండాలి, కంపెనీ సభ్యుల రిజిస్టర్‌లో లేదాకటాఫ్ తేదీనాటికి డిపాజిటరీలు నిర్వహించే బెనిఫిషియల్ ఓనర్స్ రిజిస్టర్‌లో పేరు కనిపించే వ్యక్తి (రిజిస్ట్రేషను చేయని కారణంగా ఈ నోటీసును అందుకోని సభ్యులతో సహా, కంపెనీ లేదా డిపాజిటరీలు/డిపాజిటరీ పార్టిసిపెంట్‌లతో ఇ-మెయిల్ చిరునామా) రిమోట్ ఇ-ఓటింగ్ ద్వారా మాత్రమే ఓటు వేయడానికి అర్హులు. రిమోట్ ఇ-ఓటింగ్ ప్రక్రియ ద్వారా పోస్టల్ బ్యాలెట్ ను న్యాయమైన మరియు పారదర్శకంగా నిర్వహించడం కోసం స్క్రూటినైజర్‌గా పీర్ రివ్యూ నెంబరు 1450/ 2021 కలిగిన మెసర్స్‌ఎస్.ఎస్.రెడ్డి & అసోసియేట్స్ ప్రాక్టీసింగ్ కంపెనీ సెక్రటరీస్, హైదరాబాద్ నుండి ఎస్.సర్వేశ్వర్ రెడ్డి (ఎఫ్‌సిఎస్: ఎఫ్12619, సిఓపి నెం: 7478) వారిని కంపెనీ యొక్క బోర్డు ఆఫ్ డైరెక్టర్లు నియమించారు.
కటాఫ్ తేదీ నాటికి షేర్‌లను కలిగిఉన్న ఎవరైనా మరియు ఎలక్ట్రానిక్ పంపిన తేదీ తర్వాత ఈ నోటీసును అందుకోని వారు, నోటీసులో పేర్కొన్న సూచనలను అనుసరించడం ద్వారా లాగిన్ ఐడి మరియు పాస్‌వర్డ్‌ను పొందవచ్చు (అనగా, కంపెనీ వెబ్‌సైట్: www.zaggle.in లో అందుబాటులో ఉంటుంది లేదా haripriya.singh @zaggle.in లేదా shyam.kumar@kfintech.com వారికి అభ్యర్థనను పంపవచ్చును. అయితే, రిమోట్ ఇ-ఓటింగ్ కోసం ఒక వ్యక్తి ఇప్పటికే ఎన్ఎస్‌డిఎల్ లేదా సిడిఎస్ఎల్‌తో నమోదు చేసుకున్నట్లయితే, నోటీసులో అందించిన సూచనల ప్రకారం ఓటు వేయడానికి ఇప్పటికే ఉన్న యూజర్ ఐడి మరియు పాస్‌వర్డ్‌ను ఉపయోగించవచ్చు. కంపెనీ/ఆర్‌టిఏ/డిపితో తమ ఇ-మెయిల్ చిరునామాను నమోదు చేసుకోని సభ్యులు క్రింది సూచనలను అనుసరించవచ్చు:

ఫిజికల్ హోల్డింగ్	రిజిస్టరింగ్ ఇ-మెయిల్ ఐడి కొరకు మీ పేరు, ఫోలియో నెంబరు, షేర్ సర్టిఫికేట్ స్కాన్డ్ కాపీ (ఫ్రంట్ &బ్యాక్), పాన్ మరియు ఆధార్ కార్డు (సెల్ఫ్‌అటెస్టెడ్ స్కాన్డ్ కాపీ)ను కల్పిస్తూ einward.ris@kfintech.com వద్ద కెఫిన్ టెక్నాలజీస్ లిమిటెడ్, ఆర్టీఏకు అభ్యర్థనను పంపించాలి.
డిమ్యాట్ హోల్డింగ్	దయచేసి మీ డిపిని సంప్రదించి, మీ డిపి సూచించిన ప్రక్రియ ప్రకారం మీ ఇ-మెయిల్ చిరునామాను మీ డీమ్యాట్ ఖాతాలో నమోదు చేసుకోండి.

పోస్టల్ బ్యాలెట్ ఫలితాలు కంపెనీకార్పొరేట్ కార్యాలయంలో బుధవారం, 4 డిసెంబర్, 2024న లేదా ముందుగా ప్రకటించబడతాయి. స్క్రూటినైజర్ యొక్క నివేదికతోపాటు ఫలితాలు కంపెనీ రిజిస్టర్డ్ కార్యాలయంలో ప్రదర్శించబడతాయి మరియు కంపెనీఈక్విటీ షేర్లు జాబితా చేయబడినచోట స్టాక్ ఎక్స్ఛేంజీలకు తెలియజేయబడతాయి. అదనంగా, ఫలితాలు కంపెనీ వెబ్‌సైట్: www.zaggle.in నందు మరియు కెఫిన్‌టెక్ వెబ్‌సైట్:https://evoting. kfintech.comలో కూడా అప్‌లోడ్ చేయబడతాయి.

రిమోట్ ఇ-ఓటింగ్ వసతికు సంబంధించిన ఏవేని ప్రశ్నల విషయంలో, తరచుగా అడిగిన ప్రశ్నలు (ఎఫ్‌ఏక్యూస్) మరియు https://www.evoting.kfintech.com యొక్క డౌన్‌లోడ్ సెక్షన్ వద్ద లభించు వాటాదారులకు ఇఓటింగ్ యూజర్ మ్యానువల్స్‌ను చూడవచ్చును లేదా శ్రీ.ఎన్.శ్యాంకుమార్, కెఫిన్‌టెక్నాలజీస్ లిమిటెడ్, టెలిఫోన్ నెం.18003094001, ఇమెయిల్ ఐడి: einward.ris@kfintech.com లేదా శ్రీ Ms.హరిప్రియా, కంపెనీ సెక్రటరీ & కాంప్లియన్స్ ఆఫీసర్, జాగిల్ ప్రీపెయిడ్ ఓసియన్స్ సర్వీసెస్ లిమిటెడ్, 15వ అంతస్తు, వెస్ట్రన్ బ్లాక్, వామసిరాం-సువర్ణ దుర్గా టెక్‌పార్క్, నానక్రామ్‌గూడ గ్రామం, శేరిలింగంపల్లి మండలం, జిహెచ్‌ఎంసి శేరిలింగంపల్లి సర్కిల్, రంగారెడ్డి జిల్లా-500032, తెలంగాణ, ఇండియా, ఫోన్ నెం.040-23119049, ఇమెయిల్ ఐడి: haripriya.singh@zaggle.in

For and on behalf of
Zaggle Prepaid Ocean Services Limited
Sd/-
Hari Priya
Company Secretary and Compliance officer

Date : 02-11-2024
Place: Hyderabad

పేదల గొంతుకగా పోరాడేది ఎర్రజెండానే..

- ఉద్యమాలతోనే పాలకులకు బుద్ధి చెప్పాలి : చుక్క రాములు
- తూప్రాన్‌లో సిపిఎం మెదక్ జిల్లా మహాసభ ప్రారంభం

సభలో మాట్లాడుతున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు చుక్క రాములు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

కష్టజీవులు, కార్మికులు, కర్షకుల వంటి పేదల గొంతుకగా పోరాడేది.. నినదించేది ఎర్రజెండా మాత్రమేనని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు చుక్క రాములు అన్నారు. సిపిఎం మెదక్ జిల్లా 15వ మహాసభ తూప్రాన్ పట్టణంలోని లింగారెడ్డి గార్డెన్‌లో శనివారం ప్రారంభమైంది. ఈ సందర్భంగా భారీ ప్రదర్శన, బహిరంగ సభ నిర్వహించారు. పార్టీ సీనియర్ నాయకులు సర్దార్ పార్టీ జెండాను ఎగురవేశారు. ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ఎ.మల్లేశం అధ్యక్షతన నిర్వహించిన బహిరంగ సభలో చుక్క రాములు ప్రసంగించారు. అదానీ కంపెనీలకు వేల కోట్ల రాయితీలిస్తున్న కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పేదలకు ఉపాధి కల్పించే ఈజీఎస్ పథకానికి మాత్రం నిధుల్లో కోత పెడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల వేళ పేదల జపం చేసిన బిజెపి.. అధికారంలోకి వచ్చాక మాత్రం పెద్దోళ్ల లాభాల కోసమే పాటుపడుతోందని విమర్శించారు. అన్నంపెట్టే రైతులకు గిట్టుబాటు ధర లేక నష్టపోతున్నా పట్టించుకోవడం లేదన్నారు. కార్మికవర్గానికి కనీస వేతనాలు పెంచడం లేదన్నారు. కార్పొరేట్లకు దోచిపెట్టేందుకే కార్మిక హక్కుల్ని కాలరాస్తూ నాలుగు లేబర్ కోడ్‌లు తెచ్చిందన్నారు. కార్పొరేట్ వ్యవసాయం కోసం నల్ల చట్టాలు తెచ్చి రైతుల్ని వీధిన పడేయాలని చూసిందన్నారు. కార్మికులు, రైతులు సుదీర్ఘ పోరాటాలు సాగించిన ఫలితంగానే నల్ల చట్టాలు, లేబర్ కోడ్‌లు ఆగిపోయాయని చెప్పారు. ఉపాధి హామీ చట్టానికి నిధులివ్వకుండా గ్రామీణ పేదల పొట్టగొడుతోందన్నారు. నైపుణ్యం పేరిట అప్రెంటీస్ విధానం తెచ్చి కంపెనీలకు దోచిపెట్టాలని చూస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో ప్రజా ప్రయోజనాలు నెరవేర్చే ప్రజల ఆర్థిక విధానాల కోసం పోరాడాలని, ఆ పోరాటాలకు సిపిఎం అండగా నిలుస్తుందని చెప్పారు.

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఫ్రీజర్నీ తప్ప ప్రజలకు చేసిందేమీలేదన్నారు. రైతు, కూలీలకు ఇస్తామన్న భరోసా జాడ లేదన్నారు. అరకొర రుణమాఫీ వల్ల సగం మంది రైతులు రుణగ్రస్తులుగానే మిగిలిపోయారని చెప్పారు. కేంద్ర, రాష్ట్ర పాలకుల ప్రజావ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలన్నా.. పాలకులకు బుద్ధి చెప్పాలన్నా ప్రజా పోరాటాలే మార్గమని వివరించారు. ఎర్రజెండా పాలనలోనే అన్ని వర్గాల ప్రజల సమస్యలకు శాస్త్రీయమైన పరిష్కారం లభిస్తుందన్నారు.

మహిళలకు రక్షణ లేదు

- జయలక్ష్మి, సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు

సమాజంలో సగభాగంగా ఉన్న మహిళలకు రక్షణ లేకుండా పోయిందని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు జయలక్ష్మి అన్నారు. మహిళల రక్షణ కోసం ఎన్ని చట్టాలు వచ్చినా చిత్తశుద్ధితో అమలు చేయకపోవడం వల్ల హింస, దాడులు, లైంగిక దాడుల పరంపర కొనసాగుతూనే ఉన్నాయని అన్నారు. ఈ సభలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఆముదాల మల్లారెడ్డి, గొల్లపల్లి జయరాజు, ఎం.అడివయ్య, నాయకులు జె.మల్లికార్జున్, బొప్పని పద్మ, ఎ.మల్లేశం, నర్సమ్మ, కె.మల్లేశం, మహేందర్‌రెడ్డి, బసవరాజు, గోపాలస్వామి, ఎం.నర్సింహులు పాల్గొన్నారు.

శైవ క్షేత్రాలకు ప్రత్యేక బస్సులు

- ఆర్‌టిసి ఎమ్‌డి విసి సజ్జనార్

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

కార్తీక మాసంలో ప్రసిద్ధ శైవక్షేత్రాలకు వెళ్లే యాత్రికుల సౌకర్యార్థం ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేస్తున్నట్లు టిజిఎస్ ఆర్‌టిసి ఎండి సజ్జనార్ శనివారం తెలిపారు. శ్రీశైలం, వేములవాడ, ధర్మపురి, కీసరగుట్ట తదితర దేవాలయాలకు హైదరాబాద్ నుంచి స్పెషల్ బస్సులను నడుపుతున్నామని పేర్కొన్నారు. ఆర్‌టిసి పనితీరు, కార్తీకమాసం ఛాలెంజ్, శబరిమల ఆపరేషన్స్, మహాలక్ష్మి పథకం తదితర అంశాలపై హైదరాబాద్ బస్‌భవన్ నుంచి ఉన్నతాధికారులతో ఆయన దృశ్య మాధ్యమ సమీక్ష నిర్వహించారు. ఆది, సోమవారాలు శైవక్షేత్రాలకు యాత్రికుల రద్దీ ఎక్కువగా ఉంటుందని, అందుకు అనుగుణంగా ప్రత్యేక బస్సులను అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. ఈ నెల 15న కార్తీక పౌర్ణమి నేపథ్యంలో తమిళనాడులోని అరుణాచలం వెళ్లే యాత్రికులు ప్రత్యేక ప్యాకేజీ అందిస్తున్నామని తెలిపారు. ఏపీలోని పంచారామ క్షేత్రాలకు ప్రతి సోమవారం ప్రత్యేక బస్సులను నడుపుతున్నట్లు చెప్పారు. ఈ ప్రత్యేక బస్సుల్లో ముందస్తు రిజర్వేషన్‌ను ఆర్‌టిసి వెబ్‌సైట్‌లో చేసుకోవాలని సూచించారు. బస్ ఆన్ కాంట్రాక్ట్ (బీవోసీ) ఛార్జీలు తగ్గించినట్లు సజ్జనార్ తెలిపారు. అద్దె ప్రాతిపదికన తీసుకునే ఆర్‌టిసి బస్సు ఛార్జీలను తగ్గించినట్లు పేర్కొన్నారు.

నేషనల్ మెరిట్ స్కాలర్‌షిప్ దరఖాస్తు గడువు 15

- ఇంటర్ బోర్డు కార్యదర్శి శ్రీదేవసేన

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

జాతీయ మెరిట్ స్కాలర్‌షిప్ దరఖాస్తు గడువు ఈ నెల 15 వరకు రాష్ట్ర ప్రభుత్వం పొడిగించింది. ఈ మేరకు ఇంటర్ బోర్డు కార్యదర్శి శ్రీదేవసేన శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. కేంద్ర ప్రభుత్వ విద్యా మంత్రిత్వ శాఖ జాతీయ మెరిట్ స్కాలర్‌షిప్‌ను విద్యార్థులకు అందిస్తున్నదని తెలిపారు. జాతీయ మెరిట్ స్కాలర్‌షిప్ కోసం తాజాగా దరఖాస్తు చేసుకోవడంతోపాటు పునరుద్ధరణ దరఖాస్తులను ఈనెల 15 వరకు సమర్పించేందుకు అవకాశముందని పేర్కొన్నారు. 2024 వార్షిక పరీక్షల్లో ఉత్తీర్ణులైన విద్యార్థులు తాజాగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అంతకుముందు ఉత్తీర్ణులైన వారు దరఖాస్తులను పునరుద్ధరణ చేసుకోవాలని కోరారు. ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలనుకునే విద్యార్థులు http://scholarship.gov.in వెబ్‌సైట్‌ను సంప్రదించాలని సూచించారు. ఇన్‌స్టిట్యూట్ నోడల్ అధికారులు (ఐఎన్‌ఓ) పరిశీలించేందుకు చివరి తేదీ ఈనెల 30 వరకు ఉందని తెలిపారు. టాప్ 20 పర్సెంటైల్ సాధించి తాత్కాలికంగా ఎంపికైన 59,355 మంది విద్యార్థుల జాబితాను tgbie.cgg.gov.in వెబ్‌సైట్‌లో పొందుపరిచామని వివరించారు. వారిలో జనరల్ అభ్యర్థులు 13,676 మంది, ఓబీసీలు 32,392 మంది, ఎస్సీలు 8,089 మంది, ఎస్టీలు 5,198 మంది ఉన్నారని తెలిపారు.

మెస్‌చార్జీల పెంపు హర్షణీయం

- ఎమ్మెల్సీ నర్సిరెడ్డి

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

రాష్ట్రంలో గురుకుల విద్యా సంస్థలు, సంక్షేమ హాస్టళ్లలో చదువుతున్న విద్యార్థుల మెస్, కాస్మోటిక్ చార్జీలను ప్రభుత్వం పెంచడం పట్ల ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. మెస్ చార్జీలను మూడు నుంచి ఏడో తరగతి విద్యార్థులకు రూ.950 నుంచి రూ.1,330 వరకు, ఎనిమిది నుంచి పదో తరగతి విద్యార్థులకు రూ.1,110 నుంచి రూ.1,540 వరకు, ఇంటర్ నుంచి పీజీ విద్యార్థులకు రూ.1,500 నుంచి రూ.2,100 వరకు పెంచిందని తెలిపారు. కాస్మోటిక్ చార్జీలు మూడు నుంచి ఏడో తరగతి విద్యార్థినిలకు రూ.55 నుంచి రూ.175 వరకు, ఎనిమిది నుంచి పదో తరగతి విద్యార్థినిలకు రూ.75 నుంచి రూ.275 వరకు, అబ్బాయిలకు మూడు నుంచి ఏడో తరగతి వరకు రూ.62 నుంచి రూ.150 వరకు, ఎనిమిది నుంచి పదో తరగతి అబ్బాయిలకు రూ.62 నుంచి రూ.200 వరకు పెంచితూ జీవో నెంబర్ తొమ్మిదిని ప్రభుత్వం విడుదల చేసిందని పేర్కొన్నారు. ఈ చార్జీల పెరుగుదలతో విద్యార్థినీ, విద్యార్థులకు పౌష్టికాహారాన్ని అందించడానికి ఉపయోగపడుతుందని తెలిపారు. గురుకుల పాఠశాలల టైం టేబుల్ మార్పు, డిప్యూటీ వార్డెన్ల నియామకంపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టికేంద్రీకరించాలని కోరారు.

బిఆర్‌ఎస్ నేతలు ఆత్మపరిశీలన చేసుకోవాలి

- మజ్లిస్ నేత అసదుద్దీన్ ఒవైసి

ప్రజాశక్తి -హైదరాబాద్ బ్యూరో

బిఆర్‌ఎస్ నేతలు ఆత్మపరిశీలన చేసుకోవాలని ఎంపి అసదుద్దీన్ ఒవైసి అన్నారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడారు. 'మూసీ ప్రక్షాళన కోసం బిఆర్‌ఎస్ ప్రణాళికలు చేయలేదా? ఆ ప్రణాళిక వద్దని నేను చెప్పలేదా? ఇళ్లు కదల్చకుండా మూసీ ప్రక్షాళన చేస్తే స్వాగతిస్తాం. బిఆర్‌ఎస్ విధానాలు స్థిరంగా ఉండాలి. ఆ పార్టీకి జిహెచ్‌ఎంసిలో ఎక్కువ సీట్లు మా చలవే. అప్పట్లో ఆ పార్టీ నేతలకు అహంకారం ఉండేది. ఎక్కువ మంది సంతానం ఉండాలని చంద్రబాబు, స్టాలిన్ అంటున్నారు. అదే విషయాన్ని నేను చెప్పి ఉంటే రాద్ధాంతం చేసేవారు. దక్షిణ భారత్‌లో జననాల రేటు తక్కువగా ఉందని చంద్రబాబు గుర్తించారు. జనాభా ప్రకారం నియోజకవర్గాల పునర్విభజన జరిగితే దక్షిణాదికి నష్టం. అసెంబ్లీ, లోక్‌సభ స్థానాల సంఖ్య తగ్గుతుంది. బాగా పని చేసిన రాష్ట్రాలను ప్రోత్సహించకుండా శిక్షిస్తే ఏం లాభం?" అని అసదుద్దీన్ ప్రశ్నించారు.

బాలల్లో మార్పుకోసం ఉద్యమం

- టివి, సెల్‌ఫోన్లకు అతుక్కుపోయే దుస్థితి పెరిగింది
- విశ్రాంత ఐఎఎస్ కెవి రమణా చారి, గీత రచయిత సుద్దాల
- బాలోత్సవం పోస్టర్ ఆవిష్కరణ

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న రమణాచారి, సుద్దాల, తదితరులు

ప్రజాశక్తి -హైదరాబాద్ బ్యూరో

తెలంగాణ బాలోత్సవాలను ఈ నెల 22, 23 తేదీల్లో నిర్వహించనున్నట్టు తెలంగాణ బాలోత్సవ ప్రధాన కార్యదర్శి ఎన్ సోమయ్య తెలిపారు. దీనికి సంబంధించిన పోస్టర్‌ను శనివారం విశ్రాంత ఐఎఎస్ అధికారి కేవీ రమణాచారి, జాతీయ సినీ గేయ రచయిత సుద్దాల అశోక్‌తేజ, భారత్ విద్యాసంస్థల చైర్మన్ సీహెచ్ వేణుగోపాల్‌రెడ్డి, ఆహ్వాన సంఘం ఆర్గనైజింగ్ కార్యదర్శి భూపతి వెంకటేశ్వర్లు, ఆహ్వాన సంఘం కోశాధికారి జి బుచ్చిరెడ్డి, ఎస్‌వికె కార్యదర్శి ఎస్ వినయ్‌కుమార్, తెలంగాణ బాలోత్సవ ఉపాధ్యక్షులు కె సుజావతి, కవి, రచయిత రూపారుక్మిణి, నృత్యగురువు ఇందిరాపరాశరం, నాటకగురువు కె శాంతారావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రమణాచారి మాట్లాడుతూ "సమాజం అత్యంత వేగంగా ముందుకు పోతున్నది. ఈ సమయంలో బాలల మస్తిష్కంలో నాటుకుపోతున్న భావాలేంటి?. అవి సమాజ అభివృద్ధికి దోహదపడ్తాయా? లేదా? చివరికి వారి జీవితాలైనా ఆనందమయంగా ఉంటాయా? లేదా?" అనే విషయాన్ని ఆలోచిస్తే..ఆందోళనగా ఉందన్నారు. తమ జీవన విధానంలో భాగంగా తల్లిదండ్రులు బిజీగా ఉంటున్నారని చెప్పారు. దీంతో పిల్లలను తగిన విధంగా పట్టించుకోవడం లేదనీ, వారి ఆలనా పాలన అనేది ఆయాలు, క్రచ్‌లు తదితర పిల్లల సంరక్షణా కేంద్రాలకు వదిలేస్తున్నారని చెప్పారు. ఇది ఒక కొత్త ట్రెండ్‌గా మారుతుందన్నారు. ఇలాంటి సమయంలో బాలోత్సవం నిర్వాహకులు చేసే కృషి చాలా పవిత్రమైందని అభినందించారు. మేము బాగుంటే సరిపోదు..అందరూ బాగుండాలనే లక్ష్యంతో ఈ ఉత్సవాలను నిర్వహించడం ప్రస్తుత తరుణంలో ఎంతో అవసరమన్నారు.

టీవీ, సెల్‌పోన్లకు అతుక్కుపోయి, వయస్సుతో నిమిత్తం లేకుండా నిరంతరాయంగా ఇంటర్‌నెట్‌ను వినియోగిస్తున్న బాలల భవిష్యత్తును తలుచుకుంటేనే ఆందోళనగా ఉందన్నారు. భావి భారత పౌరులుగా తయారు కావాల్సిన విద్యార్థులు చెడు మార్గాలవైపు ఎక్కువగా ఆకర్షితులవుతున్నారని చెప్పారు. వారిని చిన్న వయస్సులోనే సరైన మార్గం వైపు తీసుకుపోవాలన్నారు. బాలల్లో మార్పు కోసం ఒక ఉద్యమం సాగాలని ఆకాంక్షించారు. అందుకోసం జరిగే బాలోత్సవ కార్యక్రమాల్లో 'నేను సైతం మీ అడుగులో అడుగు వేస్తానని' హామీ ఇచ్చారు. అశోక్ తేజ మాట్లాడుతూ?? ప్రస్తుత పరిస్థితుల్లో బాల బాలికల్లో తిరోగమన భావాలు విస్తరించే అవకాశం ఎక్కువగా ఉందని చెప్పారు. దానికి ప్రత్యామ్నాయంగా వారిలో సమాజం పట్ల గౌరవం, మర్యాద, బాధ్యత పెంచే విధంగా తీర్చిదిద్దాల్సిన అవసరముందని చెప్పారు. ఏమిటి? అనే ప్రశ్నను రేకెత్తించే లక్ష్యంతో బాలోత్సవం పనిచేస్తున్నందుకు అభినందనలు తెలిపారు.

మెదక్ జిల్లాలో రోడ్డు ప్రమాదం

- నలుగురు మృతి

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

మెదక్ జిల్లాలో శనివారం సాయంత్రం ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో నలుగురు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. మనోహరాబాద్ మండలం పోతారం వద్ద రోడ్డుపై స్థానిక రైతులు ధాన్యం ఆరబోశారు. ధాన్యం కుప్పలు ఉండడంతో రోడ్డుకు ఒకవైపు నుంచే వాహనాల రాకపోకలు కొనసాగుతున్నాయి. ఈ క్రమంలో ఎదురుగా వచ్చిన ట్రాక్టర్.. ద్విచక్రవాహనాన్ని బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బైక్‌పై వెళ్తున్న ఆంజనేయులు, ఆయన మరదలు లత, ఆమె ఇద్దరు పిల్లలు ఘటనా స్థలంలోనే ప్రాణాలు కోల్పోయారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రైతులకు నాణ్యమైన విత్తనాలు

- సీడ్స్ కార్పొరేషన్‌కు పూర్వవైభవం తీసుకొస్తాం
- రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ కార్పొరేషన్ చైర్మన్ అన్వేష్‌రెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న అన్వేష్‌రెడ్డి

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించేందుకు కృషి చేస్తున్నామని రాష్ట్ర విత్తన అభివృద్ధి సంస్థ కార్పొరేషన్ చైర్మన్ సుంకేట అన్వేష్‌రెడ్డి అన్నారు. ఆదిలాబాద్ కలెక్టర్ కార్యాలయ సమావేశం మందిరంలో శనివారం అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. ప్రస్తుత శీతాకాలం సాగులో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో శనగ పంట పండించేందుకు రైతులు సిద్ధంగా ఉన్నారన్నారు. కొత్త కొత్త ఆకర్షణీయ ప్యాకెట్లలో విత్తనాలు, వ్యాపారుల మోసపూరిత మాటలతో రైతులు మోసపోవద్దన్నారు. ప్రభుత్వ విత్తనాభివృద్ధి సంస్థ ద్వారా నాణ్యమైన విత్తనాలు ఇచ్చేందుకు ప్రయత్నం చేస్తున్నామని చెప్పారు. గతంలో రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించి వారి ఆర్థిక అభివృద్ధికి ఎంతగానో కృషి చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదన్నారు. దీంతోపాటు సీడ్స్ కార్పొరేషన్‌కు ప్రత్యేక గుర్తింపు వచ్చిందన్నారు. రానున్న రోజుల్లోనూ రైతులకు ఎలాంటి నష్టమూ మంచి దిగుబడి ఇచ్చే అన్ని రకాల విత్తనాలను కార్పొరేషన్ ద్వారానే అందించడానికి చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. సంస్థను మళ్లీ యథా స్థానంలోకి తీసుకొచ్చేందుకు సహకార సొసైటీల ద్వారా సీఓలు, డీఈఓలతో సమావేశం నిర్వహించామన్నారు.

గడిచిన పదేండ్లలో తెలంగాణ ప్రభుత్వ రంగ విత్తనాభివృద్ధి సంస్థ గుర్తింపును కోల్పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. తమ ప్రభుత్వ హయాంలో రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించి సంస్థకు పూర్వ వైభవం తీసుకొస్తామన్నారు. శనగ పంట సాగులో రైతులు నష్టపోకుండా నాణ్యమైన విత్తనాలను అందించి ఆదుకునేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. గత ప్రభుత్వంలో వ్యాపారుల మాయలో పడి నాసిరకం విత్తనాలు కొనుగోలు చేసి నష్టపోయిన రైతులకు నేటికీ నష్టపరిహారం రాని పరిస్థితిని గుర్తించామన్నారు. ఆ పరిస్థితి పునరావృతం కాకుండా చూడాల్సిన బాధ్యత సహకార సంఘాల చైర్మెన్‌లు, అధికారులు చూసుకుంటారన్నారు. సమావేశంలో డీసీసీబీ చైర్మెన్ అడ్డి బోజారెడ్డి, డిసిఒ బి.మోహన్, ఎడిసిసిబి సిఇఒ శ్రీధర్‌రెడ్డి, ఎడిఒ శ్రీధర్‌స్వామి, సహకార శాఖ అసిస్టెంట్ రిజిస్ట్రార్ నవీనకళ, డిటి ఆత్మారాం, హారతి, రజినీకాంత్, సంతోష్ పాల్గొన్నారు.

జిపి పరిధిలో రిజిస్ట్రేషన్లు నిలిపివేయడం దుర్మార్గం

బిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

హెచ్‌ఎండీఏ పరిధిలోని గ్రామ పంచాయతీ లేఅవుట్లలో వెలిసిన వెంచర్లలో రిజిస్ట్రేషన్లు నిలిపివేస్తూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం మూర్ఖపు చర్య అని బిఆర్‌ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కెటిఆర్ అన్నారు. పేదలు, మధ్య తరగతి ప్రజల గురించి ఏమాత్రం ఆలోచించకుండా ఇలాంటి పిచ్చి నిర్ణయాలు తీసుకోవటం ఆశ్చర్యం కలిగిస్తోందని మండిపడ్డారు. పరిపాలనా అనుభవం లేకుండా తుగ్లక్‌ను తలపించేలా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకుంటున్న నిర్ణయాలతో ప్రజలు అనేక ఇబ్బందులు పడాల్సి వస్తోందని ఆక్షేపించారు.

కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత పేద, మధ్య తరగతి ప్రజలను టార్గెట్ చేసిందని ధ్వజమెత్తారు. మొన్నటి వరకు హైడ్రా, మూసీ పేరుతో పేదల గూడు కూల్చివేసిన రేవంత్ రెడ్డి.. ఇప్పుడు తాజాగా హెచ్‌ఎండిఎ పరిధిలో ఉన్న పేదలు, మధ్య తరగతిని టార్గెట్ చేశారని అన్నారు. పేదలు, మధ్యతరగతి ప్రజల ప్లాట్లపైనా ఆర్ఆర్ ట్యాక్స్ వసూలు చేసే కుట్ర జరుగుతోందని విమర్శించారు. హెచ్‌ఎండిఎ పరిధిలో ఉన్న జిపి లేఅవుట్లలో వేసిన వెంచర్లలో ప్లాట్లు కొనుగోలు చేయడం ప్రజల తప్పా అని కెటిఆర్ ప్రశ్నించారు. ఎల్ఆర్ఎస్ ఉచితంగా చేస్తామని కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీని గుర్తు చేశారు. ఎన్నో ఏళ్లుగా ఆ ప్లాట్లు ఎంతో మంది చేతులు మారాయని.. ఇప్పుడు ప్రభుత్వం వచ్చి రిజిస్ట్రేషన్లు చెల్లుబాటు కావంటే వారి పరిస్థితి ఏమవుతుందని ప్రశ్నించారు. ప్రభుత్వం ఏళ్ల తరబడి నెలకొన్న సమస్యలను పరిష్కరించాల్సింది పోయి.. లేని సమస్యలను సృష్టిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి చేస్తున్న పనులకు పేద, మధ్య తరగతి ప్రజలే సమిధలవుతున్నారని ఘాటుగా వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ ప్రభుత్వాల హయాంలోనే వేలాదిగా గ్రామ పంచాయతీ లేఅవుట్లు వెలిశాయని, ఎంతో మంది చేతులు మారాయని వివరించారు. ఇప్పుడు వాటికి ఎవరిని బాధ్యుల్ని చేస్తారని ప్రశ్నించారు. భవిష్యత్‌లో పిల్లల చదువులు, పెళ్లిళ్ల కోసం పైసా పైసా కూడబెట్టుకొని పేదలు, మధ్య తరగతి ప్రజలు కొనుగోలు చేసిన ప్లాట్ల రిజిస్ట్రేషన్లు ఇప్పుడు చెల్లుబాటు కావంటే వారి పరిస్థితి ఏం కావాలో చెప్పాలని ప్రశ్నించారు.

సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి పొంగులేటి

ఈ ఐదేళ్లు రేవంతే సిఎం

- ఇందిరమ్మ ఇళ్ల పథకం కాంగ్రెస్‌ను మళ్లీ గెలిపిస్తుంది
- పారదర్శకంగా లబ్ధిదారుల ఎంపిక : పొంగులేటి

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

రానున్న నాలుగేళ్ల పాటు రేవంత్ రెడ్డినే తెలంగాణ సిఎంగా కొనసాగుతారని మంత్రి సమాచార పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖ పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. బిజెపి నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి వ్యాఖ్యలపై స్పందిస్తూ.. ప్రతిపక్ష నేతలు మీడియా దృష్టిని ఆకర్షించేందుకు ఏదేదో మాట్లాడారని.. అవన్నీ టి కప్పులో తుపాను లాంటివని పొంగులేటి వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో సిఎం మార్పు ఉండదన్నారు. కాంగ్రెస్ రెండోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత సీఎం ఎవరనేది ఏఐసీసీ నిర్ణయిస్తుందన్నారు. అప్పుడు ఏం జరుగుతుందో ఇప్పుడే ఎలా చెప్పగలమన్నారు. డిసెంబరు చివరి నాటికి పంచాయతీ ఎన్నికలు జరగవచ్చునని మంత్రి పొంగులేటి తెలిపారు. సియోల్ నుంచి వచ్చే లోపే పొలిటికల్ బాంబులు పేలుతాయని చెప్పినప్పటికీ... ఒకటి, రెండు రోజులు ఆలస్యం కావచ్చున్నారు. శనివారం మంత్రి సచివాలయంలో మీడియా ప్రతినిధులతో చిట్ చాట్ నిర్వహించారు. ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతుందన్నారు. ఈనెల 5 నుంచి గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించి 15లోగా మొదటి దశ లబ్దిదారుల ఎంపిక పూర్తి చేస్తామన్నారు. 400 ఎస్ఎఫ్‌టి తగ్గకుండా నిర్మాణం చేపట్టాలి ఉందని, లబ్దిదారులు విశాలంగా కట్టుకునేందుకు కూడా అవకాశం ఉందన్నారు. నాలుగు విడతలుగా రూ.5లక్షల నిధులు విడుదల చేస్తామన్నారు. ఇంటి జాగా లేనివారికి రెండో విడతలో అవకాశం ఇస్తామన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో నిధుల కొరత ఉన్నప్పటికీ ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని తల తాకట్టుపెట్టైనా పూర్తి చేస్తామని మంత్రి పునరుద్ఘాటించారు. నాలుగేళ్లల్లో 20లక్షల ఇళ్లు నిర్మాంచాలని ప్రభుత్వం టార్గెట్‌గా పెట్టుకుందని చెప్పారు. మొదటి దశ ఇళ్ల నిర్మాణానికి రూ.27వేల కోట్లు ఖర్చు అవుతుందని అంచనా వేశామన్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో కేంద్ర నిధులు కూడా వినియోగిస్తామన్నారు. దీనికి కేంద్రం పెట్టిన షరతులు కూడా అంగీకరించామని పొంగులేటి తెలిపారు. పేదలకు మేలు చేసే విషయంలో ప్రభుత్వానికి ఎలాంటి భేషజాలు లేవని స్పష్టంచేశారు. ఇరిగేషన్, ఆర్‌అండ్‌బి, ఆరోగ్యం, పంచాయతీరాజ్ మినహా ఇతర శాఖలన్నిటినీ ఒకే గొడుకు కిందకు తీసుకొచ్చి ఇందిరమ్మ ఇళ్ల పథకం పరిశీలనకు మండలస్థాయిలో, జిల్లా స్థాయిలో అధికారులకు నియమిస్తామని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలులో రాజకీయాలకు ఏమాత్రం తావులేదనీ, ప్రాధాన్యతక్రమంలో పేదలను గ్రామసభల్లోనే ఎంపిక చేస్తామని మంత్రి వివరించారు.

ప్రతి వాగ్దానంపై నిబద్ధతతో ఉన్నాం

- బిజెపి పాలిత రాష్ట్రాల కంటే మెరుగైన పాలన
- ప్రధాని మోడీ విమర్శలపై సిఎం రేవంత్ స్పందన

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

ప్రధాని మోడీ విమర్శలకు 'ఎక్స్' వేదికగా సిఎం రేవంత్‌రెడ్డి శనివారం సమాధానమిచ్చారు. "అధికారంలోకి వచ్చిన 2 రోజుల్లోనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించాం. రాజీవ్ ఆరోగ్యశ్రీ కింద రూ.10 లక్షల సదుపాయాన్ని అమల్లోకి తీసుకొచ్చాం. ఉచిత బస్సు ప్రయాణం వల్ల మహిళలకు రూ.3433 కోట్లు ఆదా అయింది. ఏడాది కాకముందే దేశంలోనే అతిపెద్ద రుణమాఫీ అమలు చేశాం. 22 లక్షల మంది రైతులకు రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేశాం. ఇందులో భాగంగా కేవలం 25 రోజుల్లోనే రూ.18 వేల కోట్లు జమ చేశాం. 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ సౌకర్యం కల్పించాం.

బిజెపి పాలిత రాష్ట్రాల్లో గ్యాస్ ధరలు అధికంగా ఉన్నాయి. తెలంగాణలో రూ.500కే సిలిండర్ ఇస్తున్నాం. ఇప్పటి వరకు 43 లక్షల మందికి సిలిండర్ పథకం ద్వారా లబ్ధి చేకూరింది. అధిక సంఖ్యలో ఉద్యోగ నియామకాలు చేపడుతున్నాం. గ్రూప్స్ పరీక్షలను రెగ్యులర్‌గా నిర్వహిస్తున్నాం. 11 నెలల్లోనే 50 వేలకుపైగా ఉద్యోగ నియామకాలు చేపట్టాం. నియామకాల్లో ఏ బిజెపి పాలిత రాష్ట్రంతో పోల్చినా మాదే రికార్డు. హాస్టల్ విద్యార్థుల డైట్, కాస్మోటిక్ ఛార్జీలను 40 శాతానికి పైగా పెంచాం. మూసీ పునరుజ్జీవానికి నడుం బిగించాం. కబ్జాకు గురైన నీటి వనరులను సంరక్షిస్తున్నాం. ఫ్యూచర్ సిటీ కోసం మాస్టర్ ప్లాన్ ఖరారు చేస్తున్నాం. స్కిల్ వర్సిటీ, స్పోర్ట్స్ వర్సిటీ ఏర్పాటు చేస్తున్నాం. ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు చేస్తున్నాం. ప్రజలకు ఇచ్చిన ప్రతి వాగ్దానంపై పవిత్రమైన నిబద్ధతతో ఉన్నాం." అని రేవంత్‌రెడ్డి తెలిపారు.

అసలేం జరిగిందంటే..

ఆర్థికంగా ఆచరణ సాధ్యమైన హామీలు మాత్రమే ఇవ్వాలని తమ పార్టీ నాయకులకు కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే సూచించిన నేపథ్యంలో ప్రధాని మోడీ తనదైన శైలిలో స్పందించారు. బూటకపు హామీలతో కాంగ్రెస్ చాలాచోట్ల ప్రజల ముందు దోషిగా నిలబడిందని, అందుకే వాస్తవాలను ఆ పార్టీ ఇపుడిపుడే గ్రహిస్తోందని శుక్రవారం ప్రధాని వరుస ట్వీట్లతో ధ్వజమెత్తారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్న హిమాచల్ ప్రదేశ్, కర్ణాటక, తెలంగాణల్లో అభివృద్ధి కుంటుపడి, ఆర్థిక పరిస్థితి దిగజారిందని ప్రధాని విమర్శించారు. హిమాచల్‌ప్రదేశ్‌లో ప్రభుత్వ ఉద్యోగులకు సకాలంలో జీతాలు చెల్లించడం లేదని, తెలంగాణలో కాంగ్రెస్ హామీ ఇచ్చిన రుణమాఫీ అమలు కోసం రైతులు ఎదురుచూస్తున్నారని మోడీ పేర్కొన్నారు. కాంగ్రెస్ ఉత్తుత్తి హామీల విషయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రధాని కోరారు. ఈ విమర్శల నేపథ్యంలో శనివారం తాజాగా రేవంత్‌రెడ్డి సమాధానమిచ్చారు.

రిజర్వేషన్ దామాషాను ఖరారు చేసేందుకే..

- బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం
- రాష్ట్ర బిసి కమిషన్ చైర్మన్ గోపిశెట్టి నిరంజన్
- విజ్ఞప్తులను స్వీకరించిన బిసి కమిషన్

ప్రజాశక్తి- హైదరాబాద్ బ్యూరో

రాష్ట్రంలో స్థానిక సంస్థల వారీగా కల్పించాల్సిన రిజర్వేషన్ దామాషాను ఖరారు చేసేందుకు బృహత్తర కార్యక్రమానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని రాష్ట్ర బిసి కమిషన్ చైర్మన్ గోపిశెట్టి నిరంజన్ తెలిపారు. బహిరంగ విచారణలో భాగంగా రాష్ట్ర బిసి కమిషన్ బృందం ప్రజలు, ప్రజా ప్రతినిధులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు, వివిధ కుల సంఘాల ప్రతినిధుల నుంచి విజ్ఞప్తులను స్వీకరించింది. శనివారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో బీసీ కమిషన్ చైర్మెన్ జి.నిరంజన్, సభ్యులు రాపోలు జయప్రకాష్, తిరుమలగిరి సురేందర్, బాలలక్ష్మి ఉమ్మడి వరంగల్ జిల్లాకు సంబంధించి అభిప్రాయాలు, విజ్ఞప్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా కమిషన్ చైర్మెన్ గోపిశెట్టి నిరంజన్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఈ నెల 6వ తేదీ నుంచి సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ కుల సర్వే ప్రారంభమవుతుందని, సర్వే జరిగేటప్పుడు తమ వివరాలను ఎన్యుమరేటర్లకు అందించాలని చెప్పారు. ఆయా జిల్లాల కలెక్టర్లు బీసీల స్థితిగతుల ఆధారంగా వివిధ అవకాశాల కల్పనకు కృషి చేయాలన్నారు. కొన్ని కులాలు తమ కులం పేర్లను మార్చాలని నివేదించాయని, కమిషన్ ఇందుకు ప్రయత్నం చేస్తుందని అన్నారు. సర్వేలో అన్ని కుటుంబాలు నమోదయ్యేలా ఆయా కుల సంఘాల ప్రతినిధులు చూడాలని చెప్పారు. అంతకుముందు జిల్లా కలెక్టరేట్‌లో బీసీ కమిషన్ చైర్మెన్ నిరంజన్, సభ్యులకు హనుమకొండ, వరంగల్, ములుగు, జనగామ జిల్లాల కలెక్టర్లు ప్రావీణ్య, డాక్టర్ సత్య శారద, దివాకర, రిజ్వాన్ భాషా షేక్ మొక్కలను అందించి ఘన స్వాగతం పలికారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య, రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మెన్ ఎండీ రియాజ్, అదనపు కలెక్టర్లు వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.